
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
aashithanews | akshithatelugudaily
శుక్రవారం 13, మార్చి 2026 | సంపుటి : 16 సంచిక : 106 | పేజీలు : 10 | వెల: రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్




# బిఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

- స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం
- తదుపరి విచారణ అవసరం లేదు



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:
తెలంగాణలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆరఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బిఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది. ఈ కేసును జస్టిస్ మిగతా 2లో..

# షరతులు అంగీకరిస్తేనే యుద్ధ విరమణ

- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పర దాడులతో ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు



టెహ్రాన్, మార్చి 12 :
ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. మిగతా 2లో..

# నెట్‌ఫ్లిక్స్‌తో ఇక హాలీవుడ్ సందడి

- నెట్‌ఫ్లిక్స్‌తో తన కలకు సాకారం
- ఫ్యూచర్‌సిటీలో భూ కేటాయింపు
- హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో
- సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:
నెట్‌ఫ్లిక్స్ తో ఇక హాలీవుడ్ తారలు సందడి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు.

సాంకేతికతలో హైదరాబాద్ అంతర్జాతీయ ఖ్యాతినార్జించిందన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని మిగతా 2లో..




# 'నామ్ నరేందర్ కామ్ సరెండర్'

## గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన
## విపక్ష ఎంపిల నిరసన ప్రదర్శన

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:
'మోడీజి –ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్ 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై మిగతా 2లో..

# దేశానికి పునాది ఇంధన భద్రత

- మన విదేశాంగ విధానం అమెరికాకు తాకట్టు
- చమురు కొనేందుకు అమెరికా పెత్తనం ఏంటి?
- లోక్‌సభలో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు




న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:
భారత విదేశాంగ విధానాన్ని మోడీ అమెరికాకు తాకట్టు పెట్టారని విపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రష్యా నుంచి చమురు దిగుమతులకు అమెరికా అడ్డంకులేంటని ప్రశ్నించారు. మనం చమురు ఎక్కడ కొనాలో అమెరికా నిర్ణయిస్తుందంటే మన విదేశాంగ విధానం తాకట్టు పెట్టినట్లేనని అన్నారు. హర్మూజ్ జలసంధి నుంచి పెద్ద ఎత్తున దిగుమతులు జరగాల్సి ఉంది. మిగతా 2లో..

# కమర్షియల్ సిలిండర్ల కొరత నిజమే

- నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:
తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు ప్రత్యామ్నాయాలపై మిగతా 2లో..



# భారత్‌కు చమురు నౌక

- యుద్ధ సంక్షోభంలోభారత్ తొలి విజయం
- హర్మూజ్ జలసంధి నుంచి క్షేమంగా ముంబై తీరం చేరుకున్న షెన్‌లాంగ్
- ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక

ముంబై, అక్షిత ప్రతినిధి:
పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం. హర్మూజ్ అంతరాయాలతో భారత్‌లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్‌లాంగ్ మిగతా 2లో..




# పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి

- మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి
- హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రి ప్రారంభించిన సిఎం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:
రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ పటంలో నిలవడానికి గత పాలకులు ఎంతో కృషి చేశారు మిగతా 2లో..




# 16 నుంచి ఒంటిపూట బడులు

- ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. మిగతా 2లో..

# గ్యాస్ కొరత హోటళ్లు మూత

- హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణం
- ఆర్టీసీ క్రాస్‌రోడ్ బావర్చి మూసివేత
- ప్యారడైజ్ హోటల్ కూడా అదే దారి
- బ్లాక్ విక్రయాలపై కఠిన చర్యలు




హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:
వంటగ్యాస్ కొరత హోటల్ పరిశ్రమను అతలాకుతలం చేస్తోంది. ఇక్కడ హాస్టళ్లో ఉంటూ చదువుకుంటున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే దుర్భర పరిస్థితి నెలకొంది. అలాగే హోటళ్ల పరిశ్రమపై ఆధారపడ్డ నిరుద్యోగులు కూడా ఆందోళన చెందుతున్నారు. మహానగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోయింది. వంటగ్యాస్ సిలిండర్ల సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. సిలిండర్లను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేశామని, ప్రజలు ఆందోళన మిగతా 2లో..

# షరతులు అంగీకరిస్తేనే యుద్ధ విరమణ

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతి చెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు.భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక విడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవాలని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

# 'నామ్ నరేందర్ కామ్ సరెండర్'

(మొదటి పేజీ తరువాయి)

దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్స్టీన్ అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురువుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు. గ్యాస్‌పై అబద్ధాలాడుతున్న మోదీ సర్కారుగ్యాస్ కొరత

విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ మండిపడింది. వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కారు అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. ఎల్‌పీజీ కొరతపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు పార్లమెంటు ముందు ప్రదర్శన నిర్వహించారు.

# భారత్‌కు చమురు నౌక

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్ నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్‌లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్, ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మూజ్‌లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగాప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్స్‌లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్‌ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్ గా చెప్తుంటారు. అంతర్జాతీయ సముద్రయాన నిబంధనల ప్రకారం.. భద్రత, రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఏఐఎస్‌ను ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంచాలి. ఇక, ఇప్పుడు ముంబయికు షెన్‌లాంగ్.. 1,35,335 మెట్రిక్ టన్నుల చమురును మోసుకొచ్చింది. గ్రీస్‌లోని డైనకామ్ ట్యాంకర్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఈ నౌక కార్యకలాపాలు చూస్తోంది. 29 మంది సిబ్బందిలో భారతీయులతో సహా పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ జాతీయులు ఉన్నారు. కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సింధు భారతీయుడే కావడం విశేషం.

# పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి

(మొదటి పేజీ తరువాయి)

అని అన్నారు. హైదరాబాద్‌లో మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, పీవీ నరసింహారావుల సరళీకరణ విధానాలు హైదరాబాద్ అభివృద్ధికి బీజం వేశాయి. ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో హైటెక్ సిటీ పూర్తి కావడంతో నగరం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందింది. దేశంలోని ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం వాటా ఒక్క హైదరాబాద్‌దే కావడం ఎంతో గర్వకారణం. కరోనా సమయంలో ప్రపంచాన్ని కాపాడిన మూడు వ్యాక్సిన్లు మన జినోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి కావడం రాష్ట్రానికి గర్వకారణం' అని అన్నారు.

# 16 నుంచి ఒంటిపూట బడులు

(మొదటి పేజీ తరువాయి)

టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా యధావిధిగా ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి 2026-27 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# కమర్షియల్ సిలిండర్ల కొరత నిజమే

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో పాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. మరో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

# బిఆర్‌ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది. స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది.

ఈ వ్యవహారంలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. అయితే పోరాడిన బిఆర్ఎస్ కు మాత్రం న్యాయం దక్కలేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పుపై ఇప్పటికే బిఆర్ఎస్ తన నిరసన తెలియచేసింది. స్పీకర్ తీర్పును సవాల్ చేస్తామన్న బిజెపికి కూడా ఈ తీర్పుతో ఇక అవకాశం లేనట్లుగానే భావించాలి.

# దేశానికి పునాది ఇంధన భద్రత

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధం కారణంగా దిగుమతులు ఆగిపోయాయి. ఇది ఆరంభం మాత్రమే. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది. మనం ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తోంది. రష్యా నుంచి చమురు కొనాలో..?వద్దో..? మనకు మనం నిర్ణయించుకోవాలి. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకు..? భారత్ వంటి పెద్ద దేశానికి మరోదేశం అనుమతి ఎందుకు..? ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆలోచించాను. నా ప్రశ్నకు సమాధానం ఎప్స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికింది. ఎప్స్టీన్ ఫైళ్ల ప్రభావం ఎల్‌పీజీ దిగుమతులపై పడినట్లు ఉంది. ఎప్స్టీన్‌తో సంబంధాలను పెట్రోలియం మంత్రే అంగీకరించారని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. ఇవి దుమారం రేపాయి. దీంతో స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. నోటీసు ఇచ్చిన అంశంపైనే మాట్లాడాలని సూచించారు. సభ్యుల ఇష్టాఇష్టాల మేరకు సభ నడవదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. ఎప్స్టీన్ అంటూ లోక్‌సభలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆ గందరగోళం మధ్యే మంత్రి మాట్లాడారు. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరతతో భారతదేశం అల్లాడుతోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత పరిస్థితికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు.

పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుందన్నారు. అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు హార్మూజ్ జల సంధి నుంచి వస్తుందని వివరించారు. ప్రస్తుతం ఆ జల సంధిని మూసివేశారని పేర్కొన్నారు. గ్యాస్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు మూతపడ్డాయని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. దేశానికి పునాది ఇంధన భద్రత అని అభివర్ణించారు. భారత్ వ్యవహారాలను అమెరికా శాసిస్తోందని మండిపడ్డారు. యూఎస్ అనుమతి లేకుంటే ముడి చమురు కొనుగోలు చెయ్యరా ? అంటూ వ్యంగ్యంగా కేంద్రాన్ని నిలదీశారు. భారత్ వంటి పెద్ద దేశానికి మరో దేశం అనుమతి అవసరమా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పెట్రోలియం మంత్రికి ఎప్స్టీన్‌తో సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే రాహుల్ మైక్‌ను స్పీకర్ ఓం బిర్లా కట్ చేశారు. అంతలో సభలోని హర్దీప్ సింగ్ స్పందిస్తూ.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. హర్దీప్‌సింగ్ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. అంతే కాకుండా ఎప్స్టీన్ అంటూ సభలో విపక్ష పార్టీల సభ్యులు బిగ్గరగా నినాదాలు చేశారు. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

# గ్యాస్ కొరత హోటళ్లు మూత

(మొదటి పేజీ తరువాయి)

చెందవద్దన్నారు. నెలకు ఒక సిలిండర్ బుకింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా యుద్ధం పీజీ యజమానుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఓవైపు గ్యాస్ కొరతతో నగరంలోని పలు హోటళ్లను తాత్కాలికంగా మూసేస్తుంటే, మరోవైపు హాస్టళ్ల నిర్వహణపై యజమానులు మల్లగుల్లాలుపడుతున్నారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా బుధవారం నుంచి నగరంలో దాదాపుగా ఆగిపోవడంతో హాస్టళ్ల నిర్వహణ కష్టంగా మారింది. గ్యాస్ వినియోగం ఎక్కువ అయ్యే దోసె, పూరీ, చపాతీ వంటకాలను తాత్కాలికంగా అన్ని హాస్టళ్లలో నిలిపివేసినట్లు సమాచారం. గ్యాస్ కొరత తీరేవరకు అన్నం, సాంబారు, కూరతో సాధారణ భోజనాన్ని మాత్రమే అందించగలమని ఐటీకారిడార్‌లోని హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ప్రకటించారు. చికెన్, కోడిగుడ్డుకూర, వేపుళ్లు వంటి అదనపు వంటలను నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. టీ, కాఫీ లాంటివాటిని అందించలేమని వెల్లడిస్తు న్నారు. గ్రేటర్ పరిధిలో మూడు, నాలుగు రోజులుగా సిలిండర్ల బుకింగ్ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. సర్వర్ డౌన్‌తో బుకింగ్ కావడం లేదంటున్నారు. వాట్సాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉన్నా కావడం లేదంటున్నారు.ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చి హోటల్‌ను బుధవారం మూసేశారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగానే మూసేసిన్నట్లుగా తెలిసింది. ప్రముఖ ప్యారడైజ్ హోటల్స్ అన్ని బ్రాంచీలలో టీ అమ్మకాలను నిలిపివేశారు. ఐటీసీ సంస్థ కూడా వివిధ ప్రాంతాల్లో గల సంస్థ హోటల్స్‌లో గ్యాస్ కొరత కారణంగా లంచ్, డిన్నర్ ఉండదని ప్రకటించింది. ఒకవేళ దొరికినా కొన్ని ప్రాంతాల్లో రూ. 4 వేలకు, మరికొన్ని ప్రాంతాల్లో రూ. 3,500కు విక్రయిస్తున్నారు. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర సాధారణంగా రూ.2105ల వరకు ఉంది. బుధవారం నుంచి కమర్షియల్ సిలిండర్ల సరఫరా పూర్తిగా బంద్ అయింది. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోవడం, మార్కెట్‌లో అధిక ధర ఉండడంతో కొనుగోలు చేయలేక పలు హోటల్స్ మూత పడుతున్నాయి. సిలిండర్ కొరతతో హోటల్స్ మూసేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. అవసరమైతే అవసరమైతే కట్టెల పొయ్యి విద వంట చేస్తామని చెప్పారు. ఇక పలు ప్రాంతాల్లో టిఫిన్ సెంటర్‌లో కమర్షియల్ సిలిండర్ సరఫరా లేకపోవడంతో హోటల్ మూసివేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టిఫిన్ సెంటర్ బందు చేసుకోవాల్సి వస్తదేమోనని ఆందోళన చెందారు. అఫ్జల్‌గంజ్, బేగంబజార్‌లో కొన్ని టిఫిన్ సెంటర్లలో గ్యాస్ లేకపోవడంతో మూసేస్తున్నారు. వేల రూపాయలు పెట్టి సిలిండర్ కొనుగోలు చేసి వ్యాపారం ఎలా చేస్తామని చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కొరతతో పలు ప్రాంతాల్లో బిర్యానీ సెంటర్లు మూతపడ్డాయి. పలు ప్రాంతాల్లో వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దొరక్కపోవడంతో టీ షాపులు, బండి వ్యాపారులు, టిఫిన్ సెంటర్ల నిర్వహకులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారు. కొందరూ గృహ వినియోగదారులు 14కిలోల గ్యాస్ సిలిండర్‌ను రూ.1800ల వరకు అమ్ముతు న్నారు. గ్యాస్ సిలిండర్ల కొరతతో హోటళ్లు మూతపడుతున్నాయి. గృహఅవసరాల సిలిండర్ల సరఫరా తగ్గింది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే రూ.5 భోజనానికి ఇబ్బంది



ఉండదని జీహెచఎంసీ వర్గాలు చెబుతున్నాయి. విద్యుత్‌తో నడిచే యంత్రాలతో భోజనం తయారు చేస్తున్న దృష్ట్యా గ్యాస్ కొరత ప్రభావం తయారీపై ఉండబోదని జీహెచఎంసీ అధికారి ఒకరు తెలిపారు. సిలిండర్లకు ప్రత్యామ్నాయ మర్గాలను నిర్వాహకులు ఆన్వేషిస్తున్నారని అమీర్ పేట హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు చెబుతున్నారు. బుధవారం అమీర్ పేట ప్రాంతంలోని హాస్టల్ నిర్వాహకులు 120కుపైగా ఎలక్ట్రికల్ స్టౌలు కొనుగోలు చేసినట్లు సమాచారం. కొందరు కట్టెల పొయ్యి ఏర్పాటుచేసుకున్నారని దుర్గానగర్ హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ చెప్పారు. గ్యాస్ కొరత నేపథ్యంలో హాస్టళ్ల యజమానులంతా ఒక్కటయ్యారు. నిర్వహణ విషయంలో తాత్కాలిక నిబంధనలు రూపొందించి అమలుచేస్తున్నారు.

విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం నగరానికి వచ్చిన యువతకు ఆశ్రయమిచ్చే పేయింగ్ గెస్ట్ హాస్టళ్ల నిర్వహణ ఇప్పుడు మరింత భారంగా మారింది. మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కోర్సులు నేర్చుకోడానికి వచ్చే విద్యార్థుల సంఖ్య ఏడాదిగా బాగా తగ్గింది. దాంతో ప్రైవేటు హాస్టళ్ల వ్యాపారం మందకొండిగా నడుస్తోంది. గ్యాస్ కొరత మమ్మల్ని మరింత నష్టాల్లోకి నెడు తుంది. ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నాం. హాస్టల్‌లో ఉంటున్నవారికి అన్నం, కూర, సాంబారైనా వడ్డించడానికి ప్రత్నిస్తున్నాం అంటున్నారు.

# నేరాల నివారణ, నేరాలను త్వరితగతిన ఛేదించాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలి**

జగిత్యాల, అక్షిత బ్యూరో:

సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.



గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు.సివిల్ మరియు భూ వివాదాలపై అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలపై పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై నమోదైన పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు డబ్బులు తిరిగి అందేలా బ్యాంకు ఖాతాలను డీ-ఫ్రీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాబోయే నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా పరిష్కరించగల కేసులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో వివిధ కేటగిరీలలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే జిల్లాల మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళికను చేపట్టిందని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, నేరాలను నియంత్రించడం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

ఇటీవల జరిగిన మహాశివరాత్రి, ధర్మపురి బ్రహ్మోత్సవాలు, పెద్దపూర్ జాతర వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. అదే స్ఫూర్తితో రానున్న రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో డిఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు మరియు ఎస్.ఐలు పాల్గొన్నారు.





# నెట్‌ఫ్లిక్స్‌తో ఇక హాలీవుడ్ సందడి

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకు





వచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:

పెద్దకొత్తపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ బామర్ది సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య ఏకైక కుమారుడు ఇటీవలే మరణించడం జరిగింది. అట్టి విషయాన్ని తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు వారి ఇంటికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించారు. దండు చంద్రయ్య కుమారుడు ఉమేష్ చంద్ర మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు, వనస్థలిపురం పిఎస్ పరిధిలో జరిగిన ఈ



సంఘటన గూర్చి వనస్థలిపురం సీఐకి ఫోన్ చేసి కేసు యొక్క వివరాలు తెలుసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఈ సంఘటన జరగడం చాలా దురదృష్టకరమనీ విచారం వ్యక్తం చేశాడు. దండు చంద్రయ్య వారి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు వార్డు మెంబర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## వీరన్నపేటలో డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిశీలించిన
# డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

**మహబూబ్‌నగర్,అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యచరణలో భాగంగా, గురువారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ (వీరన్నపేట)లో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించిన్న లిమహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పాల్గొని డివిజన్‌లోని పలు వీధుల్లో పర్యటించి, స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా వీరన్నపేటలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 99 రోజుల ప్రణాళికలో భాగంగా వార్డుల్లోని మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి రోడ్ల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శివ రాజు, జ్యోతి, కుర్వ సత్యం, కాంగ్రెస్ నాయకులు మైత్రి యాదయ్య, ఎన్. సుదర్శన్, కురువ నరేష్, చంద్రశేఖర్, రఘు మరియు మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి

**- మంత్రి కొండా సురేఖ**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మరియపురం ఎస్ ఎస్ గార్డెన్స్ లో గురువారం నిర్వహించిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సును రాష్ట్ర మంత్రి కొండా సురేఖ నగర




మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, నర్సంపేట చైర్పర్సన్ లు సారంగపాణి, పెండ్యాల లక్ష్మి, డిసిపి అంకిత్ కుమార్ , డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఆదనవు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కోడేరు మండల పరిధిలోని నార్య నాయక్ తండాకు అంగన్వాడి భవనం మంజూరు కావడంతో భవన నిర్మాణానికి సర్పంచ్ ముడావత్ శివ నాయక్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు సహకారంతో నార్య నాయక్ తండాకు అంగన్వాడి భవనం



మంజూరు అయిందని ఇట్టి భవనానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 8 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు సహ కారంతో భవిష్యత్తులో నార్య నాయక్ తండ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ ముడవత్ శివ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిందు పీర్య, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాండవాసులు యువకులు పాల్గొన్నారు.

## జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై
# ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమీక్ష

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - ఎమ్మెల్యే**

**ఇటీవల ఘటనపై ఎమ్మెల్యే కఠిన హెచ్చరిక - మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**ఆసుపత్రిలో పరిశుభ్రత, ఔషధాల లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**

**జడ్చర్ల,అక్షిత న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు అందిస్తున్న సదుపాయాలు, ఔషధాల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, అత్యవసర సేవల పరిస్థితి తదితర అంశాలపై ఎమ్మెల్యే సమగ్రంగా సమీక్షించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు మరియు సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు మరియు అత్యవసరంగా వచ్చే రోగులకు



ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించడంతో పాటు రోగులకు అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు.
ఇటీవల ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సామాన్యులపై గ్యాస్ పిడుగు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ కొరత లేదంటూనే బుకింగ్ మాత్రం జరగడం లేదని, ధర సిలిండర్ కు రూ.68లు దారుణమని సామాన్యుల పరిస్థితి ఏం కావాలని కాంగ్రెస్ నాయకులు గుగులోతు శారద ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ఇరాన్ –ఇజ్రాయెల్ యుద్ధం భారత దేశం ప్రభావం లేదంటూనే గ్యాస్ బుకింగ్ కు అవకాశం కల్పించడం లేదని ఆరోపించారు. అదేవిధంగా గతంలో 21 రోజులకు బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా 25 రోజులకు పెంచారని విమర్శించారు. మహిళలు కట్టెల పొయ్యితో కళ్లు పోగొట్టుకుంటున్నారని గ్యాస్ వాడాలని అలవాటు చేసి నేడు ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సబబని ఆమె ప్రశ్నించారు. పెంచిన ధర తగ్గించాలని, ఏది ఏమైనా సామాన్యులకు వంట గ్యాస్ సిలిండర్ అందుబాటులోకి తీసుకు రావాలని ఆమె కోరారు.

# విభేదాలొద్దు.. ప్రగతే ముద్దు

**ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలి**

**సర్పంచుల సంఘం డిమాండ్**


**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి**

**రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ**

**కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్ సంఘం**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** గ్రామ పంచాయతీల్లో రాజకీయ విభేదాల కారణంగా అభివృద్ధి పనులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, ఉప సర్పంచులకు ఉన్న ఉమ్మడి సంతకం అధికారం (చెక్ పవర్)ను రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, ఉప సర్పంచ్ ఉమ్మడి సంతకంతోనే నిధులు విడుదల కావాల్సి ఉంటుందని తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో రాజకీయ వైషమ్యాల కారణంగా ఉప సర్పంచులు అభివృద్ధి పనులకు సంబంధించిన చెక్కులపై సంతకం చేయకుండా నిరాకరిస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు.

దీని కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి అత్యవసర పనులకు చెల్లింపులు ఆగిపోతున్నాయని, ఫలితంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా పనులను అడ్డుకోవడం ద్వారా సర్పంచులకు చెడ్డపేరు తీసుకురావాలనే రాజకీయ ఎత్తుగడలు జరుగుతున్నాయని ఆరోపించారు. అదే విధంగా కొందరు ఉప సర్పంచులు రాజకీయ లబ్ధి కోసం లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం సర్పంచులను ఒత్తిడికి గురిచేస్తూ బ్లాక్మెయిల్ సంస్కృతికి తావిస్తున్నారని తెలిపారు. ఒక వ్యక్తి సహకరించకపోవడం వల్ల మొత్తం పంచాయతీ పరిపాలన స్తంభించిపోవడం గ్రామాభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారిందని



అన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా కొనసాగేందుకు ఉప సర్పంచుల చెక్ పవర్ అధికారాన్ని రద్దు చేయాలని, ప్రత్యామ్నాయంగా పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత మండల అధికారికి ఆ బాధ్యతను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వానికి ప్రత్యేక నివేదికను పంపి అవసరమైతే చట్టంలో తగిన సవరణలు చేయాలని కూడా సర్పంచుల సంఘం తరఫున విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో రాజకీయాల కంటే అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ వినతిపత్రాన్ని సమర్పించినట్లు పేర్కొన్నారు.

# ఆలకుంట్ల బాలకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామేలు

**మృతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే**

**బాలకృష్ణ తల్లిని కోల్పోవడం వారి కుటుంబానికి తీరని లోటు**

**కుటుంబానికి ధైర్యం చెప్పిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు**

**నాగారం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మరియు వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ మాతృమూర్తి ఆలకుంట్ల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గురువారం ఫణిగిరి గ్రామానికి చేరుకొని ఆలకుంట్ల బాలకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మృతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ తల్లి కోల్పోవడం అనేది ప్రతి మనిషి జీవితంలో తీరనిలోటు అని తెలిపారు. అలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆలకుంట్ల బాలకృష్ణ సమాజ సేవలో ఎప్పుడు ముందుంటారని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే నాయకుడని కొనియాడారు. ఆయన కుటుంబం ఈ కష్ట కాలాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎల్లప్పుడూ బాలకృష్ణ కుటుంబానికి అండగా ఉంటమని, అవసరమైన ప్రతి సహాయం అందిస్తామని భరోసాని చ్చారు. మృతరాలు లక్ష్మమ్మ గ్రామంలో అందరితో మమకారంగా మెలిగే సత్స్వాభావం కలిగిన మహిళగా గుర్తింపు పొందాలని పలువురు గ్రామస్తులు తెలిపారు. ఆమె మరణం గ్రామానికి తీరనిలోటు అని తెలిపారు. ఎమ్మెల్యే రాకతో కుటుంబ సభ్యులకు కొంత ధైర్యం కలిగిందని, నాయకులు చూస్తున్న ఆదరణ పట్ల వారుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, నాగారం బంగ్లా సర్పంచ్ భయ్యం సుజాత వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, గ్రామ ఉపసర్పంచ్ వల్లాల భాను ప్రకాష్, పాలడుగు నాగరాజు, కొమ్ము యాకస్వామి, దారం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:**
విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జారి చేసిన మెను ప్రకారం భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలను కలెక్టర్ కె.హరిత ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలను, వంటగదిని, సరుకుల నిల్వ గదిని, తరగతి గదులను పరిశీలించారు. వంటశాల పరిశు భ్రంగా ఉండే విధంగా, సరుకులు క్రమ పద్ధతిగా ఉంచాలన్నారు. మెను పట్టికను పరిశీలించి మెనూలో పేర్కొన్న విధంగా అందిస్తున్నారా, అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు మెనూలో ఉన్న ప్రకారం ఆహారం అందించాలన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా అల్పాహారం వడ్డించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం



మాట్లాడుతు విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యతను ప్రదర్శించి జిల్లాకు వన్నె తీసుకురావాలన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా విద్యార్థినుల ఆరోగ్యం పై



ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలో అనేక వసతులు కల్పించిద న్నారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను భారీగా పెంచింద న్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానంలో ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాల న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గల అమ్మ గార్డెన్స్ లో గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ మేయర్, చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం జరిగిందని, ఈ క్రమంలో విధులు, అధికారాలపై గ్రామపంచాయతీల సర్పంచ్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, పంచాయితీ రాజ్ చట్టాలు వివరించడం జరిగిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వరకు 99 రోజుల పాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన చర్యల గురించి తెలుసుకోవాలని తెలిపారు. తెలంగాణ పంచాయతీరాజ్, మున్సిపల్ యాక్ట్ ల గురించి ప్రజాప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధి దిశగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు, విద్యుత్,



త్రాగునీరు, మూత్రశాలలు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా ఉపాధి హామీ క్రింద పనులు చేయడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అభివృద్ధి పనులలో భాగస్వామ్యులను చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు దృష్ట్యా మాదకద్రవ్యాల నిరోధకం, మద్యం వినియోగంపై ప్రజా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డులలో 3, 4 రోజుల పాటు పారిశుధ్యం, త్రాగునీటి పైప్ లైన్ల మరమ్మత్తు, ఇతర పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో ఒకసారి లబ్ధి పొందిన వారిని గుర్తించాలని, మరల లబ్ధిదారుల జాబితాలో వారి వివరాలు లేకుండా జాగ్రత్త వహించాలని, తద్వారా అర్హత గల మిగిలిన లబ్ధిదారులకు



ప్రయోజనం చేకూరుతుందని, ప్రభుత్వ లక్ష్యాలు విజయవంతం అవుతాయని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను పాటించే విధంగా ప్రజాప్రతినిధులు వారి పరిధిలో అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేయబడినందున మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు అవుతాయని, ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ప్రజా ప్రయోజనకర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు నిరంతరం నీటిని సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు తమ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. విద్యుత్ దీపాల ఏర్పాటులో సౌర విద్యుత్ దీపాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, తద్వారా విద్యుత్ వినియోగాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల విధులు, అధికారాలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజాసంక్షేమం ఉందిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డి.కొత్తపల్లిలో పాడి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**85 గేదెలు దూడలు 20 తెల్ల పశువులకు గాలికుంటు టీకాలు**

**పాడి పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక అభివృద్ధికి కీలకం**

**గ్రామ సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్**

**నాగారం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామంలో పాడి రైతుల పాడి పశువులను ప్రమాదకరమైన గాలికుంటు వ్యాధి నుండి రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పాడి పశువులు రైతులు ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఆధారమని, పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. గాలికుంటు వంటి అంటు వ్యాధులు పశువులకు సోకితే రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. అందుకే ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా పశువులకు ఉచితంగా టీకాలు వేయిస్తూ వాటిని



రోగాల నుండి రక్షించే చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్రామంలోని ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. గ్రామంలో మొత్తం 85 గేదెలు మరియు దూడలకు, అలాగే 20 తెల్ల పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. పశు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో ప్రతి పశువుకు టీకాలు వేయడంతో పాటు పశువుల ఆరోగ్య సంరక్షణపై రైతులకు పలు సూచనలు చేశారు. పశువుల సంరక్షణలో శుభ్రత పాటించడం, సమయానికి ఆహారం మరియు నీరు అందించడం, ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే పశు వైద్యులను సంప్రదించడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి. పసునూరు జేవివో వై. నాగరాజు, ఫణిగిరి ఎల్ఎస్ఏ టి. మురళి, దాసరి నవీన్, గ్రామ రైతులు భయ్యం అర్వపల్లి, భయ్యం నవీన్, ఏనుగుల మల్లేష్, కాత నాగరాజు, కదారి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల

### ఆహ్వానం పలికిన ప్రభుత్వ విప్, జిల్లా అధికారులు

**యాదగిరిగుట్ట/ అక్షిత న్యూస్:** రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గురువారం కుటుంబ సభ్యులతో కలిసి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా పోలీసు అధికారి అక్షాంశ్ యాదవ్ , అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, రెవెన్యూ విభాగ అధికారి కృష్ణా రెడ్డి గవర్నర్‌కు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. మొదటగా గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వేద పండితులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి భావానీ శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవర్నర్ ధ్వజస్తంభం వద్ద నమస్కరించి స్వామివారి అంతరాలయంలో అర్చన పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి స్వామివారి జ్ఞాపికను గవర్నర్‌కు అందజేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త స్వామివారి ప్రసాదాన్ని సమర్పించారు. తదుపరి గవర్నర్ దంపతులు అనుబంధ దేవాలయం అయిన శ్రీ పర్వత వర్ధిని సామెత రామలింగేశ్వర స్వామి టెంపుల్లో స్పటిక లింగానికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జర్మనీ దేశ పర్యావరణంపై ఉపన్యాసం

### రాష్ట్ర స్థాయికి ఎంపికైన సూర్యాపేట జిల్ జిల్లా నూతనకల్ హైస్కూల్ విద్యార్థి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**
ఐక్యరాజ్య సమితికి సంబంధించిన కార్యకలాపాలపై విద్యార్థులకు కల్పించిన అవగాహనపై ఈనెల 11న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జరిగిన తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్ సెలక్షన్ లో సూర్యాపేట జిల్లాలోని పీఎంశ్రీ నూతనకల్ హైస్కూల్ 9వ




తరగతి విద్యార్థి గంట సాత్విక్ జర్మనీ దేశ పర్యావరణం ఇబ్బందుల గురించి ఉపన్యసించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాములు నాయక్ గురువారం తెలిపారు. ఈ సెలక్షన్ లో జిల్లా వ్యాప్తంగా 24 పాఠశాలల నుండి 48 మంది విద్యార్థులు పాల్గొనగా సాత్విక్ మూడవ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సాత్విక్ కు సూర్యాపేట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ అవార్డు అందజేసి అభినందించారు. అవార్డు సాధించిన సాత్విక్ ని, సోషల్ టీచర్స్ ముంతాజ్ భాను,ఉమేష్ రెడ్డిలను పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు,విద్యార్థులు అభినందించారు.

## భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలోని భూ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహించిన 50 రోజుల శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షలలో ఎంపికైన 53 మంది లైసెన్సుడు సర్వేయర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా జరిగే విరాసత్ పార్టిషన్, కొనుగోలు వంటి పట్టా మార్పిడి ప్రక్రియలో లొకేషన్ మ్యాప్ జత చేయవలసి ఉన్నందున ఎక్కడ కూడా పొరపాటుకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే భూ సర్వే ప్రక్రియలో మండల సర్వేయర్ సహాయకుడిగా పని చేయవలసి ఉంటుందని, భూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్లు కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ సర్వే ఏ డి వినయ్, మండల సర్వేయర్లు, లైసెన్సుడ్ సర్వేయర్లు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్స్ హెల్త్ విభాగం చైర్మెన్‌గా కాపా మురళి కృష్ణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగం జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా డాక్టర్ కాపా మురళి కృష్ణ పదవీ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగం చైర్మన్ డాక్టర్ రాజీవ్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా టిపిసిసి డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ రాజీవ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయిలో విస్తరించే భాగంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అత్యంత శ్రద్ధతో పని చేసే వ్యక్తిని సూచించడం శుభప్రదమని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు దామోదర్ రాజనరసింహ లకు ధన్యవాదాలు తెలుపుతూ వారి సలహా సూచనల మేరకు అన్ని జిల్లాలలో డాక్టర్స్ సెల్ అధ్యక్షులను నియమిస్తున్నామని మొదటగా ఖమ్మం జిల్లా కు వచ్చానని పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే తన లక్ష్యంగా పనిచేస్తామని ఈ జిల్లా లో కొత్తగా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగం చైర్మన్ కాపా మురళి కృష్ణ పదవికి వన్నె తెస్తారని వారికి కితాబు నిచ్చిన డాక్టర్ రాజీవ్.

అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగం చైర్మన్ పదవీ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ రాజీవ్ కు పదవీ స్వీకరణ గావిస్తున్న డాక్టర్ కాపా మురళి కృష్ణ కి అభినందనలు తెలిపినారు. డాక్టర్ ఈ పదవికి వన్నెతేవాలని పేద ప్రజలకు వైద్యం అందించటంలో ముందుండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్ మొక్కా శేఖర్ గౌడ్ ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు వైరా అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ బొళ్ళ గంగారావు జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్ దాసరి దానియేలు రంగా జనార్ధన్ కిలారి అనిల్ కుమార్ వేల్పుల మురలి ఖమ్మం నగర ప్రముఖ వైద్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మమేకమై పనిచేస్తే ప్రజా మన్ననలు

### విద్యతోనే సమూల మార్పు : మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:**

ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, మున్సిపల్ కాన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయని, ప్రజలతో మమేకమై పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలను పొందుతారని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, వారి సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని, తన వంతు సహకారం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎల్లప్పుడు ఉంటుందని మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పారిశుధ్యం పై దృష్టి సారించాలని, అలాగే బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ,వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పనిచేసి అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించాలని కలిసికట్టుగా పనిచేస్తే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. వన్నుల వసూలుపై కూడా దృష్టి పెట్టాలన్నారు. అభివృద్ధితో పాటు, రోడ్డు భద్రత, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా ఉండడం, తదితర సామాజిక అంశాలపై కూడా దృష్టి సాధించాలని తెలిపారు. 10400 కోట్ల రూపాయలతో చేపట్టనున్న హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి విస్తరణ పనులకు టెండర్లు పిలవడం జరిగిందని ,320 కోట్ల రూపాయలతో నల్గొండ నుండి





ధర్వేశిపురం వరకు రహదారి విస్తరణకు టెండర్లు పిలిచామని, మాల్- హైదరాబాద్ లైన్ విస్తరణ పనులు కూడా చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు ప్రజల సమస్యలు తెలుస్తాయని, మున్సిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మమేకమై ప్రజలకు సౌకర్యాలు, సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, తాను కూడా జిల్లాలో పర్యటించినప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,అదేవిధంగా ప్రజావాణి సమావేశంలో సమస్యల కోసం ప్రజలు సమర్పించే సమస్యలపై కూడా దృష్టి సారిస్తాన్నారు. ఉగాదికి సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని, వెంటనే మున్సిపల్ బడ్జెట్ సమావేశాలను ఏర్పాటు చేసి బడ్జెట్ అంచనాలపై చర్చించాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లకు,కౌన్సిలర్లకు

పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం సంతోషమని, నూతన ప్రజాప్రతినిధులు ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన తీసుకుని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజల కోసం పనిచేయాలని, ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు.

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలను తెలుసుకొని అవగాహన పొందినప్పుడే క్షేత్రస్థాయిలో ప్రజలకు మంచి చేయగలుగుతారని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే పలు ప్రభుత్వ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, వీడియోల ద్వారా మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు.

పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన తమకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సంద ర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికతో పాటు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం సంతోషంగా ఉందని, ఇది తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపుకలెక్టర్,, నల్గొండ ఆర్ డి వై. అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## అంజన్న ఆశీర్వాద యాత్రకు తరలిరండి...

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్మికులకు జేఏసీ చైర్మన్ చాడ ఆనంద్ పిలుపు.



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈనెల 14న చేపట్టనున్న కొండగట్టు అంజన్న స్వామి ఆశీర్వాద పాదయాత్రలో కార్మికులంతా పాల్గొనాలని ఉమ్మడి జిల్లా కార్మిక జేఏసీ చైర్మన్ చాడ ఆనంద్ కోరారు . ఈ మేరకు గురువారం చాడఆనంద్ పత్రిక ప్రకటన విడుదల చేశారు.

ఈ నెల 14వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు కరీంనగర్ చైతన్యపురిలో గల మహాశక్తి ఆలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభమై కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు జరుగనున్న ఈ పాదయాత్రలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ద్వారా కార్మికుల ఐక్యత మరింత బలపడటంతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించి ప్రజా సమస్యలపై అవగాహన పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్మికులు పాదయాత్రకు మద్దతు తెలుపుతూ కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కరీంనగర్ పట్టణంలో ఉన్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఉదయం మహాశక్తి ఆలయం వద్దకు చేరుకోవాలని, అలాగే మిగతా మండలాలు, గ్రామాలలో ఉన్న కార్మిక నాయకులు పాదయాత్రకు మార్గమధ్యంలో స్వాగతం పలుకుతూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## అంతర్ జిల్లా కరెంట్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

### 71 కరెంట్ మోటార్లు, రెండు వాహనాలు స్వాధీనం

**వరంగల్, అక్షిత బ్యూరో:** వ్యవసాయ బావులు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను వరంగల్ సిసిఎస్ పోలీసులు కమలాపూర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు.

ఈ కేసులో ఏడుగురు నిందితులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.6,60,000 విలువ గల 71 కరెంట్ మోటార్లు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక ఆటో ట్రాలీ,ఒక కారు, 3 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టైన నిందితులు,సిరిగిరి ప్రసాద్ (26),మోతే రాజు (25) టేకు నవీన్, మోటం తిరుపతి,వారణాసి లక్ష్మణ్ (26),మోటం నరేష్ (25), వస్తం భీమేష్ (28), మంచిర్యాల ప్రాంతానికి చెందినవారుగా పోలీసుల విచారణలో నిందితులు మద్యం సేవనానికి అలవాటు పడి తమ జల్సాల కోసం సులభంగా డబ్బు సంపాదించేందుకు వ్యవసాయ బావులు మరియు కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలించి అమ్ముకుంటూ వచ్చినట్లు వెల్లడైందన్నారు.

#### గత నేర చరిత్ర

నిందితులు గతంలో కూడా కరీంనగర్, రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు దొంగిలించిన కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

#### మొత్తం 71 మోటార్ల దొంగతనం

దర్యాప్తులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కమలాపూర్, దామెర పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 మోటార్లు, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం, సైదాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాల్లో 36 మోటార్లు, భూపాలపల్లి జిల్లా




రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ దొంగిలించినట్లు తేలిందన్నారు.

#### ప్రత్యేక బృందాల దర్యాప్తు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత , ఏసీపిలు పీ. సదయ్య, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు.

వంగపెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు ఆటో ట్రాలీ కారులో వస్తుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు పరకాల ప్రాంతంలోని ఒక ఇంటిలో దాచిపెట్టిన మరికొన్ని మోటార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

#### పోలీసులకు అభినందనలు

ఈ కేసును ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు ఎ. రాఘవేందర్, కె. రామకృష్ణ, కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్, ఐటి కోర్ టీమ్ ఏఏ,ఓ.మొహమ్మద్ సల్మాన్ పాషా, ఎస్సై శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుళ్లు నసీమ్ హమ్మెద్, కె. మహేశ్వర్, వి. జంపయ్య, కానిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ, వినోద్, కమలాపూర్ ఎస్. ఐ దిలీప్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ అభినందించారు.

## మందమర్రి ఏరియాలో ఆడిట్ కమిటీ సమావేశం

### పెండింగ్ మెమోలు, రికవరీలపై సమీక్ష

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**
మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మందమర్రి ఏరియా ఆడిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఓ.టు జీఎం జి.ఎల్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటర్నల్ కమిటీ సభ్యుడు డి. దామోదర్ రావు (డివైజీఎం, ఎఫ్ ఒ ఏ) ఇంటర్నల్ ఆడిట్ విభాగం తరఫున 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ వివరాలను మందమర్రి ఏరియా ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆడిట్ రికవరీలు, పెండింగ్ ఆడిట్ మెమోలు, హౌస్ బిల్డింగ్ లోన్ ఇంట్రెస్ట్ రీయింబర్స్‌మెంట్ స్కీమ్ క్లెయిమ్‌ల వివరాలను సంబంధిత అధికారులను విచారించి సమీక్షించారు. సమావేశంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి, అధికారుల సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి, డీజీఎం పర్సనల్ అశోక్, ఇంటర్నల్ ఆడిట్ కమిటీ సభ్యులు డి. దామోదర్ రావు (డివైజీఎం, ఎఫ్ ఒ ఏ), సరిత (డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్), సివిల్ ఎస్ఈ శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, ఆడిట్ కమిటీ సభ్యులు జె. శేషు




కుమార్ (సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్), ఉదయ్ కిరణ్, డి. రాజశేఖర్ (జూనియర్ అకౌంటెంట్)తో పాటు మందమర్రి ఏరియాలోని అన్ని గనుల విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## శ్రీప్రసన్నాంజనేయ స్వామి పునః ప్రతిష్ట మహోత్సవానికి మంత్రి తుమ్మలకు ఆహ్వానం


### ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు.

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఈనెల 25వ తేదీన సత్తుపల్లిలో హనుమాన్ నగర్లో అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో గురువారం రోజు ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, టెక్నమో కృష్ణారెడ్డి,కిట్టు, రఘు, సత్యంలతో పాటు సత్తుపల్లి పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## గుండాల పీహెచ్‌సీలో ఉచిత వైద్య శిబిరం

### 180 మందికి సేవలు

**గుండాల/అక్షిత న్యూస్:** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిపుణుల వైద్య శిబిరం నిర్వహించారు. మండల



వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో వివిధ విభాగాల వైద్య నిపుణులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. స్త్రీ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ తేజ శ్రీవేణి, చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ వందన, కంటి వైద్య నిపుణుడు డాక్టర్ సంతోష్ పెద్ది, ఎముకల వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీజ, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రసన్న లక్ష్మి, సాధారణ వైద్యురాలు డాక్టర్ ఏ.కీర్తన పాల్గొని రోగులను పరిశీలించి అవసరమైన చికిత్స అందించారు. ఉదయం పది గంటల నుంచి నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 180 మంది రోగులు వైద్య సేవలు పొందారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మండల ప్రజలకు మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## జేపీ దర్గాకు నిధులు కేటాయించాలి

### మంత్రిని కోరిన ఎమ్మెల్యే శంకర్

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** మతసామరస్యానికి ప్రతిగా పేరొందిన జాంగిర్ పేరు దర్గా అభివృద్ధికి నిధులు కేటాయించాలని మైనారిటీ సంక్షేమం, ప్రజా సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ కోరారు. గురువారం రాజధానిలో మంత్రి అజారుద్దీన్‌ని తన కార్యాలయంలో ప్రత్యేకంగా కలుసుకుని జహంగీర్ దర్గా అభివృద్ధి గురించి మాట్లాడారు. దాదాపు 12 కోట్ల హెచ్.ఎం.డి.ఏ నిధులతో దర్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ మరో 8 కోట్ల రూపాయలు నిధులు అదనంగా మంజూరు చేయగలరని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారం పెద్ద ఎత్తున అందించాలని ఎమ్మెల్యే మంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి అజారుద్దీన్ ఇటీవల దర్గాను సందర్శించడం జరిగిందని దర్గా అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చర్యలు చేపట్టి అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తుందని అన్నారు.





## ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో సీసీ రోడ్ పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ 16వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. పనులు నాణ్యతగా త్వరిత గతిన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిన్న రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,నాయకులు నర్సింహా, రామకృష్ణ, బాల గౌడ్, బాల్ రెడ్డి, దామోదర్ గౌడ్, రాం పర్వతాలు, బంగారి, కేశవులు, శివ, యాదయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## గుగ్గిళ్ళ దివ్యమూర్తిని ఘనంగా సన్మానించిన బిజెపి పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తిని అదే గ్రామ నివాసి అయిన నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఇతర బిజెపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం నేలకొండ



పల్లి మండలం పైనంపల్లి గ్రామంలో గల బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు సూరేపల్లి జ్ఞానరత్నం గృహంలో గురువారం నాడు జరిగింది. పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ దివ్యమూర్తి చాలా ప్రతిభావంతుడని తన పరిజ్ఞానంతో అనేక మందిని ముఖ్యంగా యువతని చైతన్యం చేస్తున్నారని విద్యార్థులలో జ్ఞాపకశక్తి మెలకువలు పెంపొందించే కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు 124 వేదికల మీద సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు సూరేపల్లి జ్ఞాన రత్నం మొహినుద్దీన్ రామచంద్రపురం బిజెపి నాయకులు స్వామిదాసు నేలకొండపల్లి బిజెపి పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి కందరబోయిన గోపి కట్టెకోల వెంకటేశ్వర్లు వడ్లమూడి శ్రీనివాసరావు ఏపూరి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం

**అందజేసిన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** కడ్తాల్ గ్రామపంచాయతీ గుర్లకుంట తండా కు చెందిన వాంకుడోవత్ దోళి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.అతని కుటుంబం నిరుపేద కుటుంబం అని తెలుసుకున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్



స్వయంగా మృతుని ఇంటికి వెళ్లి పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వారా 5000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మీ కుటుంబానికి నేనున్నానని భరోసా కల్పించి భవిష్యత్తులో కూడా ఏ సహాయ సహకారాలు కావాలన్నా తన ట్రస్టు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.మృతుని కుటుంబ సభ్యులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ గిరిజన రాష్ట్ర నాయకులు హనుమా నాయక్ వార్డు సభ్యులు రవి నాయక్ మాజీ డైరెక్టర్ లయక్ అలీ నాయకులు సోమ్లా మోహన్ రవి మునిష్ హెచ్ఆర్ మహేష్ శీను జగన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై యుద్ధం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పోలీస్, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత బ్యూరో:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన,ప్రజా ప్రణాళికలో భాగంగా మణుగూరు డివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం




జరిగింది. యువతలో మత్తు పదార్థాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వాటి దుష్ప్రభావాలపై విద్యార్థులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా “డ్రగ్స్‌పై యుద్ధం” అనే వాల్ పోస్టర్‌ను అధికారులు ఆవిష్కరించారు. తదనంతరం మణుగూరు ప్రాంతాన్ని డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం ,సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని అధికారులు వివరించారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు లేదా ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబు, నార్కోటిక్ డీఎస్పీ రమేష్, ఎస్సై నగేష్ కుమార్, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, సెక్షన్ ఆఫీసర్ ఎండి ముజాహిద్దీన్, చంద్రశేఖర్ బీట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ.. యువతలో అవగాహన పెంపొందించడం ద్వారానే డ్రగ్స్ సమస్యను అరికట్టగలమని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# బలమైన దేశానికి బలహీన ప్రధాని

**-యుద్ధ ప్రభావంతో ధరల పెరుగుదల**
**-ముర్ము వైఖరి సమర్థనీయం కాదు**
**-సిపిఐ జాతీయనాయకులు నారాయణ**
**-కమ్యూనిస్టులను బలహీనపర్చడమే వారిధ్యేయం కూనంనేని**

**ఖమ్మం /అక్షిత బ్యూరో:**
ప్రపంచంలోనే అత్యంత బలమైన ప్రజాస్వామ్య పునాధులున్న భారతదేశానికి మోడీ అత్యంత బలహీన ప్రధాని అని యుద్ధాన్ని ఆపే కనీసం పనిచేయడం లేదని సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ డాక్టర్ కె నారాయణ ఆరోపించారు. ట్రంపుకు సాగిలపడటం తప్పా మోడీ మరేపని చేయలేక పోతున్నారని ఇందిరాగాంధీకి ఉన్న ధైర్యంలో 5 శాతం కూడాలేదని ఆయన తెలిపారు గురువారం స్థానిక గిరిప్రసాధ్భవన్లో జరిగిన మీడియా సమావేశంలోనారాయణ మాట్లాడుతూ భారతదేశంపై యుద్ధప్రభావం ప్రారంభమైందని గ్యాస్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోతున్నాయని ఎగుమతులు నిలిచిపోవడంతో వ్యయసాయ ఉత్పత్తుల ధరలు కూడా పడిపోనున్నాయని ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఆర్థిక వనరులున్నదేశాలపై దాడులు చేసి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని వెనుజులా తరువాత ఇరాన్పై యుద్ధం చేస్తున్నాడని, క్యూబా పై కూడా దాడికి ప్రయత్నచేస్తున్నాడని తెలిపారు. ట్రంప్ను చూసి మోడీ బయపడుతున్నాడని 140 కోట్లమంది దేశప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్‌కు మోడీ తాకట్టు పెట్టారన్నారు. ట్రంపుకు వ్యతిరేకంగా మోడీ నోరువిప్పాలని మూడో ప్రపంచ యుద్ధ పరిస్థితులు నెలకొంటున్నదశలో శాంతికి అలీనదేశంగా భారత్ గట్టి ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పతి ద్రౌపతిముర్మూ వైఖరి సమర్థనీయం కాదని రాష్ట్రపతిగా ఆదివాసీ మహిళ ఉన్నందుకు గర్వపడుతున్నాము కాని ఆదివాసీలకు నష్టం చేసే చర్యలు ప్రభుత్వానికి అనుమితులివ్వడాన్ని మాత్రం సమర్థించబోమని ఆయన తెలిపారు. అటవీ హక్కుల చట్టాన్ని మార్చి అటవీ భూములను కార్పోరేట్ కి అప్పగించే భాగంగానే ముర్ముకు రాష్ట్రపతి పదవిచ్చి అమెచేతనే ఆదివాసులకు నష్టం కలిగించే చర్యలకు బీజేపీ ఆమోదం తీసుకుంటుందన్నారు.

ఆపరేషన్ కగారుతో మావోయిస్టులను చంపి అడవుల నుంచి ఆదివాసీలనుతరమి ఆభూములను కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని మావోయిస్టు నేతలను చంపిన ప్రతి సారి కార్పోరేట్లకు వేల ఎకరాలు స్వాధీనం చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. వ్యక్తులుగా సహరించి తాత్కాలికంగా ఆనందం పొందవచ్చునేమోకాని




సిద్దాంతాన్ని నశింపచేయలేరని అది ఎవరి తరంకాదని నారాయణ తెలిపారు. మావోయిస్టురహిత భారతదేశం కాదని పేదరిక రైతు భారతదేశంగా తయారు చేయాలని ఆయన అమీక్షకు సవాల్ విసిరారు. ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై స్పందిస్తూ భూస్వామ్య భూములను కమ్యూనిస్టులు ఆక్రమించే క్రమంలోనే భూదాన ఉద్యమం వచ్చిందన్నారు. ఈ దేశంలో ముఖ్యంగా తెలంగాణాలో లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. వెలుగుమట్లలో నివాసాలను కూల్చడం ఎందుకు తిరిగి అక్కడే పట్టాలివ్వడం ఎందుకని నారాయణ ప్రశ్నించారు. అక్కడ నివశించేదెవర్నా భారతీయులై కాబట్టి పేదలందరికీ పట్టాలు అందచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అర్థంపరద్ధం లేని చర్యలు రియల్టర్లకోసమే జరిగాయని ఇది దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

# వర్ధమానుకోట జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం**
**కష్టపడి లక్ష్యంతో చదివితేనే మంచి ఫలితాలు సాధించవచ్చు**
**నాగారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.చిరంజీవి**

**నాగారం, అక్షిత న్యూస్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పోలీసులు సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన పరీక్ష సామాగ్రిని నాగారం ఎస్సై ఎస్. చిరంజీవి రెవిన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్. చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుంచి లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదువుకుంటే జీవితంలో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. నిరంతర సాధన, పట్టుదల మరియు క్రమశిక్షణ ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడం





సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు చదువులు చురుకుగా ఉండి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ఎస్సై ప్రత్యేకంగా మాట్లాడి వారిలో ఆత్మవిశ్వాసం, ధైర్యం నింపారు. పరీక్షల సమయంలో భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా చదువుతూ సాధన చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. నిరంతర సాధన, మరియు క్రమశిక్షణ ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు చదువులో చురుకుగా ఉండి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ఎస్సై ప్రత్యేకంగా మాట్లాడి వారిలో ఆత్మవిశ్వాసం, ధైర్యం నింపారు. పరీక్షా సమయంలో భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా చదువుతూ సాధన చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు.

విద్యార్థులు క్రింది తరగతుల నుంచి కష్టపడి చదివే అలవాటు పెంపొందించుకుంటే పై తరగతులకు వెళ్ళినప్పుడు చదువు మరింత సులభతరం అవుతుందని సూచిం చారు. అలాగే పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఎస్సై శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**మార్చి 15న ‘ఛలో హైదరాబాద్’కు బీసీ సంక్షేమ సంఘం పిలుపు**
**డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:**
రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకంగా మారిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ‘హలో విద్యార్థి – ఛలో హైదరాబాద్’ గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు, విద్యార్థుల ఫీజుల సాధన



కోసం ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద భారీ ‘ఫీజు పోరు దీక్ష’ నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడుస్తున్నా, విద్యార్థుల బకాయిలు విడుదల చేయకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తోంది కానీ, నిరుపేద విద్యార్థుల చదువుల కోసం 7 వేల కోట్ల రూపాయలు విడుదల చేయడానికి బడ్జెట్ లేదనడం హాస్యాస్పదమని మండిపడ్డారు. బకాయిలు అందక, ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఈ నెల 16 నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే విద్యార్థుల ఫీజు బకాయిల అంశాన్ని చేర్చి, పూర్తి నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు.

మార్చి 15న ఇందిరా పార్క్ వద్ద జరిగే దీక్షకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శులు కురిమిల్ల రమేష్, బోనగాని రవీందర్, పట్టణ కార్యదర్శులు శీరంశెట్టి రాజేందర్ పెరక, గాండ్ల శ్రీనివాస్, నాయకులు గుంటుక రాజ్ కుమార్, బొల్ల రవీందర్, కొప్పుల శేషు, బిక్షపతి, శేఖర్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## నమ్మిన ఎర్రజెండా కోసం కడవరకు నిలబడ్డ

# నికార్సైన కమ్యూనిస్టు ఉయ్యాల కొండయ్య

**కొండయ్య మరణం సీపీఎం ఉద్యమాలకు తీరని లోటు**
**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**మునగాల, అక్షిత న్యూస్:**
నమ్మిన సిద్ధాంతం కోసం తను మోసిన ఎర్రజెండా ఆశయాల కోసం కడవరకు నిలబడ్డ నికార్సైన కమ్యూనిస్ట్ కామ్రేడ్ ఉయ్యాల కొండయ్య అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామ సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఉయ్యాల కొండయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతిక ఖాయం పై పూలమాల వేసి జోహార్లు అర్పించిన అనంతరం జరిగిన అంతిమ యాత్ర లో ఆయన మాట్లాడుతూ కొండయ్య చిన్నతనం నుండే ఎర్రజెండా ఎత్తుకొని దాడులు, దౌర్జన్యాలు ఎదుర్కొనీ ఎత్తిన ఎర్రజెండాను దించకుండా పార్టీని కాపాడటంలో కొండయ్య ముఖ్య పాత్ర పోషించాడానీ అన్నారు.కొండయ్య గారు చిన్న వయసు నుండి ఎత్తిన ఎర్ర జెండా భుజాన వేసుకొని జెండాలు దించకుండా ఆటుపోటులు,నిర్బంధాలు ఎదురైనా కూడా గ్రామంలో ముఖ్యనాయకత్వం హత్యకు గురైన మొక్కవోని ధైర్యంతో పార్టీ కోసం సైనికుడి లాగా పని చేశాడని అన్నారు.గ్రామంలో ఎర్రజెండా పట్టుకొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిలబెట్టడంలో కొండయ్య ముఖ్య పాత్ర నిర్వహించాడానీ అన్నారు.ఆదిరెడ్డి గారికి కుడి భుజంగా ఉండి గ్రామంలో పార్టీని కాపాడుతూనే నిర్బంధాలు సైతం లెక్కచేయకుండా పనిచేశారని అన్నారు. ఆయన వార్డు మెంబర్ గా, సింగిల్ విండో డైరెక్టర్ గా,గీత కార్మిక సంఘంలో అనేక బాధ్యతలు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడని అన్నారు. గ్రామంలో ప్రజల మధ్య ఎలాంటి పంచాయతీలు వచ్చిన పెద్దన్న పాత్ర పోషించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పనిచేశాడని అన్నారు. ఆయన పని చేయడమే కాకుండా తన కొడుకు ఉయ్యాల నర్సయ్య ను విద్యార్థి,యువజన ఉద్యమంలో పనిచేసే విధంగా ప్రోత్సహించారని అన్నారు. నరసయ్య కూడా ఎస్ఎఫ్ఐ ఉద్యమం నుండి పార్టీలో పనిచేసి తన వంతు పార్టీ కోసం పని చేస్తున్నాడని అన్నారు. గ్రామంలో అభివృద్ధి కోసం కృషిచేసిన



కొండయ్య సమసమాజ స్థాపన కోసం పోరాటం చేయడంలో కొండయ్య ముందు వరుసలో ఉన్నాడని అన్నారు. పూటకొక పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో చిన్నతనం నుండి కడవరకు ఎర్రజెండా పట్టుకొని పోరాటం చేసిన కొండయ్య బ్రతికినంత కాలం తన కుటుంబాన్ని పోషించుకుంటూనే గ్రామాభివృద్ధి కోసం పాటుపడి ప్రజలకు సేవ చేసాడని పేర్కొన్నారు. ఈ దేశంలో అందరికీ దోపిడీ లేని సమాజం రావాలని ఎర్రజెండా పట్టుకుని అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. కొంతమంది నాయకులు కష్టాలు,ఇబ్బందులు రాగానే పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో కొండయ్య మాత్రం ఎన్ని ఇబ్బందులు వచ్చినా అన్నిటినీ అధిగమించి ఎర్రజెండా కోసం పరితపించి పనిచేశాడని అన్నారు. నీతి నిజాయితీగా పార్టీకోసం పనిచేసిన కొండయ్య ఆశయ సాధనకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతిమయాత్రకు ముందుగా కొండయ్య భౌతిక కాయంపై సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. కొండయ్య గారి మృతికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరఫున సంతాపం సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు,కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, ధనియాకుల శ్రీకాంత్,పల్లె వెంకట్ రెడ్డి,వత్తెపు సైదులు, మిట్టగడుపుల ముత్యాలు, షేక్ సైదా,నరసింహారావు సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అనంతగిరి హుజూర్నగర్ రూరల్ మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, హుస్సేన్ జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి గ్రామ సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు సిపిఎం మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి,మండవ వెంకటాద్రి,వీరబోయిన వెంకన్న,సోమపంగ నరసయ్య, తుమ్మల సతీష్ గ్రామ శాఖ నాయకులు మార వెంకట్రెడ్డి బొంత స్వరూప వార్డు మెంబర్లు నాగమణి నారాయణ రమేష్ రాములమ్మ రేణుక శివ డివైఎఫ్ఐ నాయకులు కోడి సత్యనారాయణ షేక్ ఖాసిం వల్లి గ్రామ నాయకులు న్యాయవాదులు రాధాకృష్ణమూర్తి సుధాకర్ రెడ్డి శరత్ బాబు హనుమంతరావు కోటిరెడ్డి సూర్యాపేట న్యాయవాదులు నూకల సుదర్శన్ రెడ్డి బత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కవితక్క పోరాటం ఫలించింది.. దిగొచ్చిన కాంగ్రెస్ సర్కార్

**- కప్పటి పాండురంగారెడ్డి**

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:**
రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కపాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ. పేదల పక్షాన నిలబడితే ఫలితం ఎలా ఉంటుందో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత మరోసారి నిరూపించారని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతపై ఆమె చేపట్టిన రాజీలేని పోరాటం నేడు గొప్ప విజయాన్ని సాధించిందని ఆయన కొనియాడారు.

గతంలో వెలుగుమట్ల ఘటనలో పేదల ఇళ్లను అర్ధరాత్రి వేళ బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని కవిత తీవ్రంగా ఖండించి, బాధితులకు న్యాయం జరిగే వరకు విశ్రమించేది లేదని ప్రకటించారు. ఖమ్మం గడ్డపై బాధితులను పరామర్శించిన నాటి నుండి నేటి వరకు నిరంతర ఆందోళనలు, ధర్నాలు, నిరాహార దీక్షలతో ప్రజాస్వామ్య యుత పోరాట పటిమతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు.

కవితక్క పట్టుదలకు, తెలంగాణ జాగృతి కార్యకర్తల ఆందోళనలతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చింది. బాధితులకు ఇళ్ల స్థలాలు పట్టాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించడం కవిత నాయకత్వానికి దక్కిన విజయమని పాండురంగారెడ్డి తెలిపారు. పేదలకు భూమిపై హక్కు లేదన్న సర్కార్ మాటలను తలకిందులు చేస్తూ, బాధితుల చేతనే పట్టాలు పట్టించిన ఘనత కవితక్క గారిదేనని ఆయన స్పష్టం చేశారు. గతంలో బీసీ రిజర్వేషన్ల కోసం జాతీయ స్థాయిలో పోరాడి విజయం సాధించిన కవిత , నేడు వెలుగుమట్ల ఇష్యూను పరిష్కరించి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఆయన అన్నారు.కవిత రంగంలోకి దిగితే న్యాయం జరగాల్సిందే అన్న నమ్మకాన్ని ప్రజల్లో ఈ విజయం మరోసారి



బలపరిచిందని పేర్కొన్నారు.

బాధితులకు పట్టాలు పంపిణీ చేయడంతో కవిత తన నిరాహార దీక్షను విరమించారు. ఈ విజయం తెలంగాణ జాగృతి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని కప్పాటి పాండురంగారెడ్డి వెల్లడించారు.



## నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం గొప్ప వరం

**- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్**

మేడ్చల్, అక్షిత ప్రతినిధి:
ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అనే పథకం ఓ గొప్ప వరమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని ఉద్దెమర్రి గ్రామానికి చెందిన జమాల్పూర్ మమత, కేశవరం గ్రామానికి చెందిన ఏలూరు లక్ష్మి, కొల్తూరు గ్రామానికి చెందిన వెంకగళ్ల కృష్ణ లు గృహప్రవేశాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నార్సింలు యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరి అవుతాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు బొమ్మలపల్లి మల్లేష్, దోసకాయల లత, శ్రీలత, గోవర్ధన్, వాణిశ్రీ వైద్యనాథ్, లత, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్‌ను బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకోవాలి

**గ్యాస్ ఏజెన్సీ ముందు బిఆర్ఎస్ నాయకుల నిరసన**

**ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి**

హుస్నాబాద్, అక్షిత ప్రతినిధి: హుస్నాబాద్ పట్టణంలో గ్యాస్ కోరుత లేకుండా చూడాలని కోరుతూ గ్యాస్ ఏజెన్సీ ముందు టిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలెని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వంట గ్యాస్ కోరుత తో ఇబ్బందులు లేకుండా చూడాలని వంట గ్యాస్‌ను బ్లాక్ చేసి ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల యుద్ధంతో వంటగ్యాస్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బి ఆర్ యస్ పార్టీ కోరుతుందని వంట గ్యాస్ ను ఆన్ లైన్ లో బుకింగ్ చేసుకుందాం



అని అనుకుంటే సర్వర్ బిజీ తో గంటల గడిచిన బుకింగ్ కావడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని కేంద్ర ప్రభుత్వం ఎలాంటి గ్యాస్ కోరుత లేదని ప్రకటనలు చేస్తుంది కానీ పట్టణాల్లో ఆన్ లైన్ లో గ్యాస్ బుకింగ్ కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు గ్యాస్ సరి సమయం లో గ్యాస్ దొరకడం పోవడం తో దీనిని ఆసరాగా తీసుకొని దలారీలు గ్యాస్ బ్లాక్ చేసి ఎక్కువ ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

## క్రీడల వల్ల యువతలో స్నేహభావం పెరుగుతుంది

**- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

మేడ్చల్, అక్షిత ప్రతినిధి: క్రీడల వల్ల యువతలో మంచి స్నేహభావం పెరుగుతుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి పరిధి లోని మేడ్చల్ డివిజన్, పూడూరు - కిష్టాపూర్ డివిజన్లకు చెందిన యువకులకు మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ వారియర్స్ క్రికెట్ వారియర్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ముగిశాయి. ఈ ఛాంపియన్ షిప్ లో విజేతలకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టిపిసిసి సీనియర్ అధికార



ప్రతినిధి, మాజీ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీల వల్ల యువకుల్లో స్ఫూర్తిని నింపుతుందని వారిలో ఉన్న ప్రతిభను బయటకి తీస్తుందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు చేపట్టి యువకులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వా రవి ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉద్దండపురం సత్యనారాయణ, మేడ్చల్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్, మాజీ ఉపసర్పంచ్ బొక్క రఘుపతి రెడ్డి, చంద్రయ్య గౌడ్, గర్ధస్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైనే మిర్చి వ్యాపారం

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు**

కాశీబుగ్గ, అక్షిత న్యూస్: ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన రహదారిపై కొంతమంది మిర్చి వ్యాపారం చేయడం వల్ల వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏనుమాముల మార్కెట్ ప్రధాన గేటు నుండి సుందరయ్య నగర్ వరకు రోడ్లపైనే కొంతమంది మిర్చి చిల్లరగా అమ్ముతున్నారు. దీనివల్ల వాహనదారులతో పాటు మార్కెట్ కు పంట సరుకులు తీసుకువచ్చే రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే ఎండాకాలం కావడంతో మిర్చి ఘాటుతోపాటు గాలికి మిర్చి ఒక్కసారిగా వాహనదారుల కళ్ళలో పడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా సమీపంలోని ఆటో అడ్డ ఉండడం వల్ల ఆటో డ్రైవర్లు, ప్యాసింజర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇదే విషయంపై ఆటో డ్రైవర్లు ఏనుమాముల సీఐని కలిసి సమస్య వివరించగా ఆయన మిర్చి వ్యాపారులతో మాట్లాడి ప్రధాన రహదారికి దూరంగా, ఎవరికి ఇబ్బంది కలవకుండా 200ఫీట్ల రోడ్డు పైన వ్యాపారం చేసుకోవాలని సూచించారు. అయినప్పటికీ వ్యాపారులు రోడ్లపైనే మిర్చి చిల్లర కంటాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు స్పందించి తమ ఇబ్బందులు తీర్చాలని వాహనదారులు, ,ప్రజలు, ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.







## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ రాజస్థాన్ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, కాగజ్ నగర్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ సహిన్ సుల్తానా, మెంగ్రే ఆకాష్ లతో కలిసి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లకు 99 రోజుల కార్యచరణ ప్రణాళిక పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు భాగస్వామ్యులు కావాలని తెలిపారు. సర్పంచ్ లు, కౌన్సిలర్ లు తమ పరిధిలోని ప్రతి శాఖకు అధిపతులని, తాము పొందిన పదవులు బాధ్యతాయుతమైనవని తెలిపారు. తమ పరిధిలోని ప్రతి సమస్యను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే విధులతో తమ పరిధిలోని పారిశుద్ధ్యం, వీధిదీపాలు, త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. 99 రోజులపాటు జరిగే కార్యక్రమాలలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రణాళికలు రూపొందించాలని, భూగర్భ నీటిమట్టాన్ని పెంచే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని, నీటి పొదుపు ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీన ప్రతి గ్రామపంచాయతీ, వార్డులలో గ్రామసభలు నిర్వహించాలని, జూన్ 12వ తేదీ వరకు జరగనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, మహిళల ఆరోగ్యం, సురక్షిత ప్రయాణం, సంక్షేమ పథకాల అమలు, చిన్నపిల్లల భద్రత, మాటకద్రవ్యాల కట్టడి, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, యువజన క్రీడలు-సేవలు, మహిళల సంక్షేమం, పర్యావరణ రక్షణ వంటి పది అంశాలపై ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.

శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని, రాజకీయాలకు అతీతంగా అధికారుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతనికి కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విద్యాలయాలను ఏకీకృతం చేసి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను సకల సౌకర్యాలతో నిర్మాణాలు చేపడుతుందని తెలిపారు. వైద్యరంగంలో ఎన్నో మార్పులు తీసుకు వస్తుందని, మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులను సమగ్రంగా వినియోగిస్తూ మున్సిపాలిటీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

శాసనసభ్యులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలకు మంజూరు చేస్తున్న నిధులతో ప్రాధాన్యత గల పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం, వీధి దీపాలు, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని, మిషన్ భగీరథ పథకం క్రింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా పర్యవేక్షించాలని తెలిపారు.

శిక్షణ కార్యక్రమం ఉదయం సమయంలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఆరోగ్య సమస్యలు - నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. మధ్యాహ్న సమయంలో సర్పంచ్ లు, కౌన్సిలర్లకు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రజా ప్రతినిధులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మహిళల సంక్షేమం, బాల్యవివాహాల నిషేధం, మహిళల ఆరోగ్యం, మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, అందరికీ విద్య, ఇతర శాఖల సంబంధిత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

అనంతరం నిర్వహించిన చర్చ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై నివృత్తి చేశారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్లతోపాటు ఆయా మండలాల సర్పంచ్ లతో గ్రూప్ ఫోటో దిగారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ లు ఎండీ. అహ్మద్, కొత్తపల్లి అనిత, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెంచర్‌లో అక్రమంగా మట్టి త్రవ్వకాలు....

- అక్రమ మట్టి తరలింపుపై ఎస్ఓటి అధికారుల దాడులు
- మూడు టిప్పర్లు - ఒక జెసిబి సీజ్
- విర్యాల పరిధిలోని శ్యామలబండ తండాలో ఘటన
- కేసు నమోదు చేసినట్లు షాద్ నగర్ పట్టణ సీఐ కె. సీతారాం వెల్లడి

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:
అక్రమంగా రాత్రివేళలో మట్టి తవ్వకాలు జరిపి తరలిస్తున్న ఘటనను దాడి జరిపి పట్టుకుని పోలీసులు కేసు నమోదు చేశారు.

మూతపడిన ఓ వెంచర్లో అడిగేవారు ఉండరని కొందరు ఘనులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతూ పబ్బం గడుపుకుంటున్నారు. దాదాపు వెంచర్ లో ఉన్న ప్లాట్లను ధ్వంసం చేసి దాదాపు పది ఎకరాల వరకు పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు కొంతకాలంగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలియడంతో ఎస్ఓటి పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి నిందితులను పట్టుకున్నారు. అర్ధరాత్రి తర్వాత రహస్యంగా రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలం విర్యాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్యామలబండ తండా



సమీపంలో ఉన్న అగ్రిగోల్డ్ వెంచర్ లో గత కొంతకాలంగా అక్రమ మట్టి తరలింపు కార్యక్రమం రహస్యంగా కొనసాగుతోంది. అయితే బాధ్యత గల పదవిలో ఉన్న విర్యాల గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు , మరో వ్యక్తి ఇద్దరు కలిసి ఈ మట్టి వ్యాపారం రహస్యంగా నిర్వహిస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అగ్రిగోల్డ్ వెంచర్ వివాదాస్పదంగా ఉండడంతో ఇందులో ఉన్న ఇళ్ల స్థలాలు తదితర అంశాలపై కోర్టులో కేసులు గొడవలు నడుస్తున్న నేపథ్యంలో ఎవరు పట్టించుకోవడం లేదు. ఇదే అదునుగా భావించిన సదరు నాయకులు ఇందులో మట్టి తవ్వకాలు జరిపితే ఎవరికి తెలియదన్న ధైర్యంతో రాత్రింబవళ్లు కొంతకాలంగా మట్టి వ్యాపారాన్ని ప్రభుత్వం కంట పడకుండా తరలిస్తున్నారు. విషయం బయటికి పొక్కడంతో సమాచారం సేకరించిన ఎస్వోటీ పోలీసులు రాత్రి అక్రమ మట్టి తవ్వుతున్న విషయం తెలుసుకొని వెంటనే మూడు టిప్పర్ లారీలు ఒక జెసిబి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు.

ఈ సమాచారాన్ని పట్టణ సీఐ కె సీతారాం మూడు వాహనాలు ఒక జెసిబి వాహనం సీజ్ చేసిన మాట వాస్తవమేనని ధ్రువీకరించారు. వీటిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**యాదాద్రి జిల్లా ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు**

**హాజరైన పలువురు మైనారిటీ ప్రముఖులు**

యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:
యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ ప్రముఖ న్యాయవాది, సామ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులకు ముస్లిం మైనారిటీ షాదీ ఖానా లో ఇఫ్తార్ విందును, ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కుల మతాలకు అతీతంగా ముస్లిం మైనార్టీలకు సోదర భావంతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా పవిత్ర రంజాన్ మాసంలో,ఎంతో కఠోరంగా ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు.అలాగే భువనగిరి పట్టణ, ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషా లతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు.అలాగే మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ గంగ జమున తహేజీబ్ లాంటి పండుగ వాతావరణం గత ఏండ్ల నుండి భువనగిరి లో కొనసాగుతుందని దానికి నిదర్శనం ప్రముఖ అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి అని అన్నారు.అదే విధంగా కుల మతాలకు అతీతంగా తన దగ్గరికి వచ్చే క్లయింట్ లకు ఉచితంగా సేవలు అందిస్తున్నారని వారు ఇచ్చిన ఇఫ్తార్ విందు దేవుడు



స్వీకరించాలని అన్నారు. వారికి వారి కుటుంబానికి అల్లాహ్ ఆశీస్సులు ఎప్పటికి ఉంటాయని అన్నారు.అలాగే ఎల్లప్పుడూ ముస్లిం, మైనార్టీలకు ఇతర వర్గాల వారికి న్యాయపరంగా అందుబాటులో ఉంటారని తెలిపారు.హిందూ ముస్లిం బేదాభిప్రాయం లేకుండ అందరు కలిసి మెలిసి ఉండాలని ఇఫ్తార్ పార్టీ లో విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో
8వ వార్డు,కౌన్సిలర్ మజహర్ బబ్లు,ఎండీ ఇస్తియాక్ అహ్మద్ శేక్ మీరా రజా హుస్సేన్,ఎండీ రహీం,ఎండీ అంజాద్,ఎండీ సల్మాన్,ఎండీ ఆసిఫ్,ఎండీ ఇస్మాయిల్ ఎండీ రహీం ముత హర్ మాసూద్,ఇస్తియాక్ నాజిమ్,రహీం అంజాద్ అహ్మద్,ఎండీ రిజ్వాన్,ఎండీ వసీమ్,ఎండీ ఆమెర్ మసి, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల్లో కల్తీ కిరాణా సరుకుల దందా

**నూనెలు, పప్పులు, సబ్బులు తదితర వస్తువుల్లో నాసిరకం నాణ్యత**

**బ్రాండ్ పేర్లతో తక్కువ నాణ్యత సరుకులు అమ్ముతున్నారన్న ఆరోపణలు**

మునగాల, అక్షిత న్యూస్:
మునగాల మండలంలోని పలు గ్రామాల్లో కిరాణం వ్యాపారస్తులు నిత్యావసర వస్తువుల పేరుతో నాసిరకం నాణ్యత గల సరుకులు విక్రయిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వంట నూనెలు, పప్పులుసబ్బులు, ఇతర కిరాణా సరుకులను ప్రముఖ కంపెనీల పేర్లు చెబుతూ తక్కువ నాణ్యత గల వస్తువులు అమ్ముతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఉన్న కొన్ని దుకాణాల్లో చవక ధరల పేరుతో నాణ్యత లేని సరుకులు విక్రయించడంతో ప్రజలు మోసపోతున్నారని స్థానికులు చెబుతున్నారువంట నూనె ప్యాకెట్‌లపై స్పష్టమైన వివరాలు లేకుండా, నాణ్యత ప్రమాణాలు లేని వస్తువులు కూడా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో గ్రామ ప్రజలు తెలియకుండానే నాసిరకం సరుకులు కొనుగోలు చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు.

ప్రత్యేకంగా వంట నూనెలు, పప్పులు వంటి ఆహార పదార్థాల్లో కల్తీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఇలాంటి నాసిరకం ఆహార పదార్థాలు వాడటం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల్లో నిత్యావసర వస్తువుల విక్రయంపై సంబంధిత ఆహార భద్రత అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నాణ్యత లేని వస్తువులు విక్రయిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రజలు కూడా సరుకులు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ప్యాకెట్‌పై తయారీ తేదీ, గడువు తేదీ, నాణ్యత గుర్తులు వంటి వివరాలు పరిశీలించి మాత్రమే కొనుగోలు చేయాలని చెబుతున్నారు.

అనుమానాస్పదంగా కనిపించే వస్తువులను కొనకుండా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. గ్రామాల్లో నాసిరకం, కల్తీ సరుకుల విక్రయం కొనసాగితే ప్రజల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా నష్టం కలుగుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే అధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టి కల్తీ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని వారు కోరుతున్నారు.

## జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో స్థానిక మహావీర్ మెడికల్ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

వికారాబాద్, అక్షిత బ్యూరో:
ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు తమపై తాము నమ్మకాన్ని పెంచుకుని, ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, మహిళలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉన్నప్పుడే శక్తివంతమైన సమాజ నిర్మాణం




సాధ్యమవుతుందని ఆకాంక్షించారు.
ప్రతి మహిళా తన హక్కులపై, తమ రక్షణ కోసం ఉన్న చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని, ముఖ్యంగా ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు మరియు వేధింపుల నివారణకు 'షీ టీమ్స్' (రాలజు ఎమ్ఎం) నిరంతరం నిఘా ఉంచుతాయని స్పష్టం చేశారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా తక్షణమే డైల్ 100 లేదా షీ టీమ్ నంబర్లకు సమాచారం అందించాలని, బాధితుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం వికారాబాద్ మునిసిపల్ చైర్మెన్ గడ్డం అనన్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సమాజంలో మహిళలు, పిల్లలు మరియు వృద్ధులపై జరిగే ఎలాంటి వేధింపులనైనా సహించబోమని, అన్యాయం జరిగినట్లు తమ దృష్టికి వస్తే బాధ్యతాయుతంగా స్పందిస్తామని విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ వేడుకల్లో వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డం అనన్య, జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా విద్యాశాఖాధికారి రేణుకా దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వర్ణలత, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, మహిళా పిఎస్ ఇన్‌స్పెక్టర్ సరోజ, మహావీర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బాస్కర్ రాజు , షీ టీమ్ సిబ్బంది, వైద్య విద్యార్థినులు, జిల్లా పోలీస్ శాఖ లోని ఉమెన్ అధికారులు మరియు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
General
నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్
జనరల్

## ఘనంగా సామాజిక కార్యకర్త బెజ్జంకి ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, స్వయంకృషి సామాజిక సేవా సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ జన్మదిన వేడుకలు గురువారం హన్మకొండలోని అసుంత భవనంలో ఘనంగా నిర్వహించారు. ఎఫ్.ఎం.ఎం. సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం పోలీస్ ఇన్ స్పెక్టర్ శ్యాంసుందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రభాకర్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఇన్ స్పెక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ.. బాలల సమగ్ర పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అభం శుభం తెలియని చిన్నారులకు అండగా నిలుస్తూ ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు.

?సన్మాన గ్రహీత బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ.. బాలలకు సేవ చేయడం తన అదృష్టమని, ప్రతి ఒక్కరూ సామాజిక హితం కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు. ఈ వేడుకల్లో సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, పథక సమన్వయకర్తలు ఎర్ర శ్రీకాంత్, భత్తుల దీప కరుణ, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, వెంకట్రామనర్సయ్య, మాధవి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## జామకాయల వ్యాపారుల ప్రాణాలు తీసిన లారీ

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. సత్తుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామానికి చెందిన పానేం సులోమాన్ (55), సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన సాలి నాగేశ్వరరావు (60) ఇద్దరూ సత్తుపల్లి ప్రాంతంలో టూ వీలర్‌పై తిరుగుతూ జామకాయల వ్యాపారం చేస్తూ జీవనం





కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఇద్దరూ కలిసి సమీప ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గురుబట్లగూడెం గ్రామ సమీపంలో జామకాయలు కొనుగోలు చేసి తిరుగు ప్రయాణంలో ఉండగా, సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ జామకాయలు తీసుకెళ్తున్న టూ వీలర్‌ను ఢీకొట్టి వారిపై నుంచి దూసుకుపోవడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న సత్తుపల్లి పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## తీవ్ర మనోవేదనకు గురవుతున్న రిటైర్డ్ ఉద్యోగులు

**-పిఆర్పిఎ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** పిఆర్పిఏ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో వరదయ్య నగర్ లో నివాసముంటున్న పెన్షనర్స్ కు పిఆర్పిఏ సభ్యత్వాన్ని ఇవ్వనైనది. అనంతరం చల్లా శ్రీనివాసరావు గృహంలో జరిగిన పిఆర్పిఎ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వైవీ మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలని ప్రతినెలా 700



కోట్ల రూపాయలు మంజూరు చేయటం సమస్యకు పరిష్కారం కాదని ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు (పెన్షనర్స్‌కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ గ్రాట్యువిటీ కమ్యుటేషన్ జిఐఎస్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వైవి తెలియజేశారు. తక్షణమే ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేసి పెన్షనర్స్ పడుతున్న ఆర్థిక బాధల నుంచి వెంటనే విముక్తి చెందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి పి కొండలరావు సీతారామయ్య వి జగన్మోహన్రావు కొత్త శ్రీనివాసరావు దండా గురవయ్య చల్లా శ్రీనివాసరావు వలసాల పురుషోత్తం వెంకటేశ్వర్లు మాధవరపు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదల్లో ఆపన్న హస్తం

**మానవత్వాన్ని చాటిన మంత్రి వాకిటి శ్రీహరి**

**మక్తల్, అక్షిత ప్రతినిధి:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ధ్యేయంగా మరో మారు మానవత్వాన్ని చాటుకున్నారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గురువారం ఉదయం బెంగళూరు జాతీయ రహదారిపై పాలమాకుల వద్ద జరిగిన బైకు యాక్సిడెంట్లో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. అటుగా మక్తల్ పర్యటనకు వెళ్తున్న మంత్రి వాకిటి శ్రీహరి తన కాన్వాయ్ ని ఆపి రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలను తన సిబ్బందితో కలిసి తాను స్వయంగా పక్కకు తీశారు. చూడటానికి ఆ ఇద్దరు యువకుల మృతదేహాలు




తలలు పగిలి అపస్మారక పరిస్థితిలో పడి ఉన్నారు. అధికారిక పర్యటన నేపథ్యంలో వెళ్తున్న మంత్రి తన చేతికి రక్తపు మరకలు అంటుతున్నా వాటిని ఏ మాత్రం లెక్క చేయకుండా ఆ డెడ్ బాడీలను పక్కకు జరిపారు. అంబులెన్స్‌ను పిలిపించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రజా ప్రతినిధులు అంటే ఖద్దరు బట్టలు వేసుకొని కార్లల్లో తిరగడం కాదు. ఆపదలో ఉన్నవారిని తక్షణమే ఆదుకోవడమని అందరికీ తెలిసేలా చేశారు మంత్రి వాకిటి శ్రీహరి. సహాయక చర్యలు చేపట్టిన మంత్రి పై ప్రయాణికులు ప్రశంసల జల్లు కురిపించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో

# ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

గురువారం జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై నూతన కౌన్సిలర్లు, సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ లు, అదనపు కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేసేలా ఎక్కడ ఎలాంటి వైరుధ్యాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జోగులాంబ గద్వాల జిల్లాలో మహిళలు పెద్ద ఎత్తున సర్పంచులుగా, కౌన్సిలర్లుగా గెలుపొందడం శుభ పరిణామమని పేర్కొంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. 99 రోజులపాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్స్, అధికారులు నివృత్తి చేస్తారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో బాల్యవివాహాలతో పాటు పలు సామాజిక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి కూడా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసుకొని వివిధ మైనర్ రిపేరీలు చేయించడం జరిగిందన్నారు.

నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కూడా ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపడేందుకు తరచూ పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బడిబాట నిర్వహించడం జరుగుతుందని, బాలికలు చదువులు మధ్యలోనే ఆపివేయకుండా ఉన్నత విద్యాభ్యాసం చేసేలా ప్రోత్సహించాలన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మన జిల్లా అక్షరాస్యతలో చివరి స్థానంలో ఉందని త్వరలో మరోసారి జనాభా గణన చేపడుతున్నందున జిల్లాలో అక్షరాస్యత శాతం పెరిగేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. న్యూట్రిషన్ సమస్యల నివారణకు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని కేంద్రాలను ప్రతి బుధవారం పర్యవేక్షణ చేయాల్సిందిగా కోరారు. పోలీస్ శాఖ తరపున డ్రగ్స్, రహదారి భద్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయంలో రసాయనిక ఎరువులను ఎక్కువగా వినియోగిస్తే భూములు సారవంతత కోల్పోయి భవిష్యత్తు తరాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నందున అన్నదాతలు ప్రకృతి వ్యవసాయంపై కూడా దృష్టి సారించేలా ప్రోత్సహించడం



జరుగుతుందన్నారు. రైతులు సంప్రదాయ పంటలతోపాటు ఆయిల్ పామ్, మిల్లెట్స్ వంటి భిన్నమైన పంటలను సాగు చేయడం వలన అధిక మంచి ఆదాయం పొందవచ్చన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు ఎంపికవ్వడంతో వ్యవసాయ రంగంతోపాటు అనుబంధ రంగాల్లోని లబ్ధిదారులందరూ ఆర్థికంగా ఎదిగేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు.

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రజా పాలన



ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు 99 రోజులపాటు పది అంశాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు . ఈ థీమ్స్ ప్రతి కుటుంబంలో అందరి జీవితాలను ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలని సూచించారు. చెత్తను కాల్చడం వలన వెలువడే పొగతో శ్వాస సంబంధ సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన ఆరోగ్యంతో పాటు పర్యావరణంలోని అన్ని జీవులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలన్నారు. రహదారి ప్రమాదాలతో ప్రతినిత్యం పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని, దీనికి గల కారణాలను విశ్లేషించుకుని అవసరమైన నివారణ చర్యలు చేపడితే ఎన్నో కుటుంబాలకు మేలు చేసిన వారమవుతామన్నారు. డ్రగ్స్ నివారణకు ఈ కార్యక్రమం ద్వారా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి సంక్షేమానికి పోలీస్ శాఖ తరపున భరోసా కేంద్రాలు, షి టీమ్స్ ఏర్పాటుచేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సూచించిన పది అంశాలు విజయవంతం కావాలంటే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులందరూ తమ ప్రాంతాల్లోని యువత, విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, అదనపు ఎస్పీ కె శంకర్, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, పలు మండలాల అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో కార్పొరేట్ సంస్థల పాత్ర ప్రశంసనీయం

**- మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** కార్పొరేట్ సంస్థలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. తోషిబా ట్రాన్స్మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ





తమ సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు అందజేసిన రెండు బస్సులను గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల మరియు జోగిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్‌లకు ఆ బస్సులను కంపెనీ డైరెక్టర్ మారుమోటో చేతుల మీదుగా మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్ విద్యార్థుల రవాణా సౌకర్యార్థం అందజేసిన ఈ బస్సుల ద్వారా వారికి ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇటువంటి సహకారం అందించడం ద్వారా సంస్థ సమాజం పట్ల తన బాధ్యతను చాటుకుందని ఆయన అభినందించారు.

అదేవిధంగా బిడెకన్నె మహిళా సంఘం సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పించేందుకు తోషిబా సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా అందజేసిన మినీ వ్యాన్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా మహిళా సంఘం ఉత్పత్తుల విక్రయాలు పెరగడమే కాకుండా, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుశీల, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, జోగిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, బిడెకన్నె మహిళా సంఘం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో ఘోర ప్రమాదం..

**పడవ ఢీకొని విరిగిపడ్డ విద్యుత్ స్తంభం..**

**బైక్ ప్రయాణికుడు మృతి**



**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రంలో జరిగిన ఒక వింత రోడ్డు ప్రమాదం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. అజాగ్రత్తగా నడిపిన లారీ కారణంగా సెంట్రల్ లైటింగ్ పోల్ విరిగిపడి, బైక్ పై వెళ్తున్న వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రి నుండి ఒక భారీ పడవను లోడ్ చేసుకొని సుంకేసుల డ్యామ్ వైపు వెళ్తున్న లారీ (ఆర్జా39ఐజ3979), గరిడేపల్లిలోని గుండాలమ్మ మిట్ట గుడి వద్దకు రాగానే ప్రమాదానికి గురైంది. లారీ డ్రైవర్ కాపా శ్రీనివాస్ (62) అజాగ్రత్తగా వాహనాన్ని నడపడంతో, లారీపై ఉన్న పడవ రోడ్డు మధ్యలో ఉన్న సెంట్రల్ లైటింగ్ పోల్ (విద్యుత్ స్తంభం) ను బలంగా ఢీకొట్టింది.

ఈ ధాటికి ఆ విద్యుత్ స్తంభం ఒక్కసారిగా విరిగి, అదే సమయంలో రోడ్డుకు అవతలి వైపు నుండి తన బైక్ (TS29J3851) పై వెళ్తున్న మాలవత్ లక్ష్మా (నివాసం: బెట్టా తండా, పాలకవీడు మండలం) అనే వ్యక్తి తలపై పడింది.

### ఆసుపత్రిలో మృతి

స్తంభం తలపై పడటంతో లక్ష్మాకు తీవ్ర రక్తగాయాల య్యాయి. గమనించిన స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి అతడిని హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో చికిత్స పొందుతూ లక్ష్మా మృతి చెందాడు. కంటిముందే ఒక వ్యక్తి ప్రాణం పోవడంతో తండాలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. ఈ ఘటనపై గరిడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని, అతివేగం మరియు అజాగ్రత్తే ఈ ప్రమాదానికి కారణమని ఎస్ఐ చలిగంటి నరేష్ పేర్కొన్నారు.



# తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

**రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా ఆధునిక వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం కలెక్టరేట్ సముదాయ ఆవరణలో ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు మినీ ట్రాక్టర్లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎస్సీ, ఎస్టీ రైతులకు ఒక్కోటి రూ. 4.9 లక్షల విలువ గల 20 హెచ్‌పి కెపాసిటీ మినీ ట్రాక్టర్లను 60 శాతం సబ్సిడీతో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయం మరియు ఉద్యాన రంగాల అభివృద్ధికి యాంత్రీకరణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ఆధునిక పద్ధతులు, యంత్రాలను వినియోగించి సాగు ఖర్చును తగ్గించుకోవడంతో పాటు ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రైతుల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, రైతులకు అండగా ప్రభుత్వం ఎల్లప్పుడూముందుంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు, డీఆర్‌డీఓ జ్యోతి తదితర జిల్లా అధికారులు, సంబంధిత లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశంలోలి పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు, మంచిగా ఎగ్జామ్స్ రాశి అందరూ ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనంతరం




10 వ. తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు,దాత వానరాశి వెంకటేష్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ, చేసినరు. కార్యక్రమంలో, తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, చర్ల వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, మాజీ జెడ్పి కోఆప్షన్ ముజిబర్ రహ్మాన్, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, యువ నాయకుడు వానరాసి వెంకటేష్, వార్డ్ నెంబర్ ఎం.డి. సుభాన్ , రిపోర్టర్ లు సిహెచ్ విష్ణువర్ధన్ యాదవ్, జి విజయ్ కుమార్ యాదవ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, హైస్కూల్ హెడ్మాస్టర్ నసీమ సుల్తానా, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భ"గీర"థుడు

**గుండాల/అక్షిత న్యూస్:** గుండాల మండలం రైతాంగానికి ఎలాంటి సమస్యలు ఉన్న నేనున్నానంటూ ముందుండే వ్యక్తి ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ గుండాల మండలం గతంలో రామన్నపేట నియోజకవర్గంలో ఉన్నప్పుడు ఈ మండలం చివరిగా ఉండేసరికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు అలాగే ఆలేరు నియోజకవర్గ ఏర్పడినప్పటి నుండి





గుండాల మండలాన్ని జనగాంలో కలిపి అనేక సమస్యలతో తిరిగి గుండాలను ఆలేరులో కలుపుకోవడం జరిగింది కానీ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ తరుణంలో గుండాల మండల ప్రజలకు నేనున్నానంటూ ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను తన సమస్యగా భావించి ఎప్పటికప్పుడు సులువతరం చేయడంలో సఫలీకృతుడు అవుతున్నాడు అలాగే గుండాల మండల కేంద్రంలోని కొత్తకుంటలోకి నీళ్లు తీసుకురావడం కొరకు కాలువలు లేనప్పటికీ స్థానిక రైతులతో మాట్లాడి ఒప్పించి మెప్పించి నీళ్లను తీసుకువచ్చి రైతు బాధలను తొలగించడంలో ముందున్నాడు ఆనాడు భగీరథుడు ఎలాగో నేడు ఈరసరపు యాదగిరి భ"గిరి"తుడు గా గుండాల మండల ప్రజలు అభివర్ణిస్తున్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా

# పది పరీక్షలు రాయాలి

**మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్**

**వలిగొండ/ అక్షిత న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ రోజు గురువారం రోజున ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వలిగొండ మండల కేంద్రంలో బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు భయాందోళనకు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. ఈ జిల్లాలో వలిగొండ మండలం మొదటి స్థానంలో వచ్చే విధంగా విద్యార్థులు మంచి ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భువనగిరి సాయికుమార్ నాయకులు ఉదయ్ సల్మాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# అల్లాహ్ దయతో అందరికీ మంచి జరగాలి

### -ఇఫ్తార్ విందులో మంత్రి తుమ్మల

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** రంజాన్ పవిత్ర మాసంలో అందరికీ మంచి జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుందని మీ మస్జిద్ ల అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలోని 40 వ డివిజన్ లో రాష్ట్రప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సోదర భావానికి ఇఫ్తార్ విందులు సోదరభావానికి ప్రతీక అని అల్లాహ్ దయతో ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కారశీ అవుతాయని కోరారు. మీరంతా ఎంతో నిష్టతో చేస్తున్న రంజాన్ ఉపవాసదీక్షలు యావత్ మానవాళికి మేలు జరగాలని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతే తన ధ్యేయమని మంత్రి తుమ్మల అన్నారు. ఖమ్మం నియోజకవర్గం లో షాదీఖానాలు ఖాబరస్తాన్ లు, ఇతర మౌలిక సదుపాయాల అంశంలో తనను సంప్రదించాలని మీ మతపెద్దలు మస్జిద్ కమిటీలు ముస్లిం సంఘాల ద్వారా మీ విజ్ఞప్తుల




మేరకు వాటిని పాటిష్కరించేశీదుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. గత పది రోజుల క్రితం తాను తన కుటుంబ సభ్యుల వైద్య చికిత్స కోసం దుబాయ్ దేశంలో ఉన్నానని అక్కడ ముస్లిం మైనార్టీలు ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు నిర్వహించడం చూశానని, ఇక్కడ కూడా మన ముస్లిం మైనార్టీ సోదరులు అంతే నిష్టతో నిబద్ధతతో కఠోర ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్నారని ఆ అల్లాహ్ ఆశీర్వాదంతో సకల జనులు క్షేమంగా ఉండాలని మంత్రి కోరారు. ఇఫ్తార్ విందు కు తొలుత ఇస్లాం బోధనలు మహమ్మద్ ప్రవక్త సూచనలు రంజాన్ మాస ఉపవాస దీక్ష అంశాలను విన్నవించిన అనంతరం ఇఫ్తార్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అశ్రిఫ్ పార్టీ సీనియర్ నాయకులు సాదు రమేష్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ సీనియర్ నాయకులు రషీద్ ముస్లిం మైనార్టీ సంక్షేమ అధికారి ముజాహిద్ కాంగ్రెస్ నాయకులు ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## చార్లెట్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### 10వ విద్యార్థులకు పరీక్ష కిట్లు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** చార్లెట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న పరీక్ష రాయనున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సంబంధిత కిట్లతో పాటు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి చేయడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమానికి ముఖ్య




అతిథిగా లైన్స్ క్లబ్ గుడిపూరి వెంకటేశ్వరావు, జిల్లా జిఎంటికో ఆర్డినేటర్, స్థానిక 4వ వార్డు కౌన్సిలర్ భూక్యా జ్యోతి లింగ నాయక్, బిషప్ దుర్గం ప్రభాకర్ హాజరై ప్రసంగించారు. గత 10 ఏళ్లుగా జాటోత్ డేవిడ్ రాజు రంగమ్మలు చార్లెట్ అనాథ పిల్లల ఆశ్రమాన్ని నిర్వహిస్తూ విద్యాబోధన అందించడం గొప్ప విషయం అన్నారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్యాడ్, పెన్ను కిట్లను అందజేశారు. అంతేకాక మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే సంకల్పంతో మహిళలకు మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కాగా ఇందులో పది మంది మహిళలు ఉండగా ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ కు కుట్టు మిషన్లను పంపిణీ చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి జాటోత్ శేఖర్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, పాస్టర్ బాలాజీ నాయక్, జాటోత్ శంకర్, ధారావత్ కృష్ణ, బానోత్ వెంకన్న నాయక్, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆత్మబంధువు.. వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** మనలో ఒక్కడిగా కుటుంబ సభ్యుడిగా కలిసిమెలిసి ఉండే వ్యక్తిత్వం వంగ రాహేశ్వర్ రెడ్డిది మండలంలోని ప్రజలంతా నా కుటుంబ సభ్యులే నా బంధువులే అని ఏ చిన్న ఫంక్షన్ ఆహ్వానించిన సొంత కుటుంబ సభ్యుడుగ వెళ్లి



ఆశీర్వదించే గుణం వంగ రాజేశ్వర్ రెడ్డి గురువారం కళ్యాణి గార్డెన్స్ చేర్యాలలో ఖాతా గ్రామానికి చెందిన నారదాసు అనిల్ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించరు .ఏ ఆర్ గార్డెన్, మద్దూర్ లో దేవుని నర్మెట్ట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మోతకని కనకయ్య కుమారుడు రాజశేఖర్ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మైసంపల్లి గ్రామంలో కార్యకర్తలను కలిసి గ్రామ బాగోగులను తెలుసుకున్నారు. ముంద్రాయి గ్రామానికి చెందిన యువ నాయకుడు బొంగు శ్రీకాంత్ యాదవ్ ఇటీవల ఆసుపత్రిలో కిడ్నీ స్టోన్ ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి రాష్ట్ర మీడియా పానలిస్ట్‌గా

## డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్

**చేర్యాల/మద్దూరు అక్షిత ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు హైదరాబాదులో గురువారం డాక్టర్ భొంగోని సురేష్ గౌడ్ ను బిజెపి రాష్ట్ర మీడియా పాన లిస్ట్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ నన్ను బిజెపి రాష్ట్ర మీడియా పార్నలిస్టుగా నియమించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ బాధ్యతను నాపై ఉంచిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ఈ సమయంలో, పార్టీ సిద్ధాంతాలను మరియు కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు మీడియా ద్వారా మరింత సమర్థవంతంగా చేరవేయడానికి నా వంతు కృషి చేస్తూ, పార్టీ బలోపేతం కోసం, ప్రజల సమస్యలను సమాజం ముందుకు తీసుకురావడంలో మరియు పార్టీ విధానాలను ప్రజలకు వివరించడంలో నా బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తానని తెలిపారు.



## టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలోని పండ్రేగుపల్లి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అంజేసిన పరీక్షా సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు తాడి శైలజ అందజేశారు. విద్యార్థులు పరీక్షలలో మంచి ప్రతిభను కనబర్చి




పాఠశాలకు మంచి పేరు తేవాలని అభిలషించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రగతి కోసం పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ప్రధానోపాధ్యా యులు తాడిశైలజ ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె నాగేశ్వర రావు కెవికె శర్మ, లో కొమ్మినేని అనిల్ కుమార్ కట్టా రాణి బి ఉమ దొడ్డ కన్నయ్య టి శ్రీనివాస రావు పాఠశాల స్కావెంజర్ దౌలానా గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073